ఐవీఎఫ్ జాతీయ కార్యనిర్వాహక

అధ్యక్షుడిగా ఉప్పల శ్రీనివాస్‌గుప్తా



శ్రీనివాస్‌గుప్తాకు నియామక పత్రం అందజేస్తున్న అశోక్ అగర్వాల్

నాగోలు: అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్(ఐవీఎఫ్) జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఉప్పల శ్రీనివాస్‌గుప్తా నియమితులయ్యారు. నగరంలో బుధవారం జరిగిన సమావేశంలో ఈ మేరకు శ్రీనివాస్‌గుప్తాకు ఐవీఎఫ్ జాతీయ అధ్యక్షుడు అశోక్ అగర్వాల్ నియామక పత్రం అందజేశారు. ఈ పదవిలో ఆయను 2026 వరకు కొనసాగుతారని తెలిపారు. కాగా, ఇదే సమావేశంలో అంతర్జాతీయ వైశ్యఫెడరేషన్ అడ్వైజర్ గంజి రాజమౌళి గుప్తాకు కమిటీ చైర్మన్ నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐవీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్, రాష్ట్ర అడ్వైజర్ ముత్యాల సత్తయ్య, ఉడుత పురుషోత్తం, రొంపల్లి సంతోష్ పాల్గొన్నారు.

అన్ని కులాల సమ్మిళిత అభివృద్ధే లక్ష్యం

బీసీ కుల సంఘాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తాం ● ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్

వనస్థలిపురం: అన్ని బీసీ కుల సంఘాలకు కార్పొరేషన్లు ఏర్పాటుతో పాటు లిక్కర్ షాపుల్లో గౌడ కులస్తులకు వాటా పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ఎల్‌బీనగర్ నియోజకవర్గ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సరూర్‌నగర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ, అన్ని కులాల సమ్మిళిత అభివృద్ధే తన లక్ష్యమని అన్నారు. ప్రతి కులానికి పనిముట్ల కోసం రూ. 10 లక్షలు, బీసీ సబ్ ప్లాన్ కింద రూ. 20 లక్షలు ఇవ్వనున్నట్టు తెలిపారు. కందికంటి శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ప్రచార కమిటీ కో-కన్వీనర్ వజీర్ ప్రకాష్‌గౌడ్, కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, నాయకులు స్వతిన్‌గౌడ్, చిరంజీవి పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల సమావేశంలో..

లింగోజిగూడ డివిజన్ కామేశ్వరరావు కాలనీలో ఖాజా భాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముస్లిం మైనార్టీల సమావేశంలో మధుయాష్కీ గౌడ్ పాల్గొన్నారు. తెలంగాణ అనేది అన్ని మతాలు, ప్రజలందరి భవిష్యత్ అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీ బంధు అంటూ మోసం చేస్తోందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వివాహానికి రూ. 1,70,000, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, రూ. 500లకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 10 లక్షల ఆరోగ్య బీమా అందజేస్తామన్నారు. ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, ప్రచార కమిటీ కో-కన్వీనర్ వజీర్ ప్రకాష్‌గౌడ్, జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, శాలిని పాల్గొన్నారు.



మేరు సంఘం సమావేశంలో పాల్గొన్న మధుయాష్కీ గౌడ్



గౌడ సంఘం సమావేశంలో పాల్గొన్న మధుయాష్కీ గౌడ్

మేరు బంధువుల ఆత్మీయ సమ్మేళనంలో..

కులవృత్తులపై ఆధారపడి బతికే పరిస్థితులు ప్రస్తుతం లేవని, కులవృత్తులకు తగిన ప్రోత్సాహం అందిస్తామని మధుయాష్కీ గౌడ్ అన్నారు. బుధవారం మేరు బంధువుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. మేరు కులస్తుల ఫెడరేషన్ ఏర్పాటుకు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాంపునకు కృషి చేస్తానన్నారు. నాయకులు మునిగాల రాము, మంజులా రెడ్డి, నిర్మలారెడ్డి, మేరు కులస్తులు పాల్గొన్నారు.

మలక్‌పేట ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

బీజేపీ అభ్యర్థి నంరెడ్డి సురేందర్‌రెడ్డి

సైదాబాద్: పదిహేను ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోక అవస్థలు పడుతున్న మలక్‌పేట నియోజకవర్గ ప్రజలు ఈసారి మార్పు కోరుకుంటున్నారని బీజేపీ అభ్యర్థి సంరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన సైదాబాద్ బీజేపీ అధ్యక్షుడు వరిగంటి వినోద్‌గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని ఏపీఏయూ కాలనీ, వెంకటాద్రినగర్ కాలనీ, తిరుమలహిల్స్ కాలనీల్లో పాదయాత్ర ద్వారా ఇంటింటికీ తిరుగుతూ పార్టీ కరపత్రాలు పంచుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం

మలక్‌పేట అభ్యర్థి షేక్ అక్బర్

మలక్‌పేట: బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలకు గుణ పాఠం చెప్పడానికి మలక్‌పేట ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్ అన్నారు. మూసారంబాగ్, అక్బర్‌బాగ్ డివిజన్లలో బుధవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నేతలు విజయసింహారెడ్డి, బాలకృష్ణయాదవ్, డివిజన్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్‌గౌడ్, బోనగిరి చంద్రశేఖర్, రవీందర్, మదన్‌బాబు, సురేందర్‌రెడ్డి, సంగిరెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి

యాకుత్‌పురా బీజేపీ అభ్యర్థి వీరేంద్రబాబు యాదవ్

సైదాబాద్: డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యమవుతుందని యాకుత్‌పురా బీజేపీ అభ్యర్థి వీరేంద్రబాబు యాదవ్ అన్నారు. బుధవారం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఐఎస్‌సదన్ డివిజన్‌లోని దామోదర సంజీవయ్య నగర్‌లో ఇంటింటికీ వెళ్లి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.

మళ్లీ కేసీఆర్ ప్రజాపాలనే వస్తుంది



ఆర్‌కేపురంలో కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితారెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చింది అంటే.. అది కేసీఆర్, కేటీఆర్ వల్లే సాధ్యమైందని విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం రాత్రి ఆర్‌కేపురం డివిజన్ అలకాపురి కాలనీవాసుల ఆత్మీయ సమ్మేళనంలో, గ్రీన్‌హిల్స్ కాలనీలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం, ఎన్టీఆర్ నగర్‌లో జరిగిన ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనంలో సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అలాగే, మార్గదర్శి కాలనీలో జరిగిన రోడ్ షో, కార్నర్ మీటింగ్‌ల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని ప్రజాపాలనే వస్తుందని , నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని పట్టణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ దయనంద్ గుప్తా, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీధర్, నాయకులు మురుకుంట్ల అరవింద్‌శర్మ, పెండ్యాల నగేష్, దుబ్బాక శేఖర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే గోస పడతాం

బడంగ్‌పేట్: బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి సబితారెడ్డి అన్నారు. అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకే ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక నాయకుల ఆ ధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేనంలో పాల్గొన్న ఆమెకు ఘన స్వాగతం పలికారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం: మురుకుంట్ల

దిల్‌సుఖ్‌నగర్: బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. బుధవారం ఆర్‌కేపురం డివిజన్ శ్రీరామకృష్ణపురంలో బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ప్రజాభీష్టం మేరకే బీజేపీ మేనిఫెస్టో

ఎల్‌బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి

మన్సూరాబాద్: ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టే విధంగా బీజేపీ ఎల్‌బీనగర్ మ్యానిఫెస్టో ఉందని బీజేపీ ఎల్‌బీనగర్ అభ్యర్థి సామ రంగారెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ ఎల్‌బీనగర్ పబ్లిక్ మేనిఫెస్టోను ఎల్‌బీనగర్‌లోని బీజేపీ కార్యాలయంలో అభ్యర్థి సామ రంగారెడ్డి కార్పొరేటర్లతో కలిసి బుధవారం విడుదల చేశారు. సామ రంగారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి లేకుండా అర్హులైన అందరికీ అందించటమే బీజేపీ లక్ష్యమన్నారు. ఎన్నికల సమయంలో హామీలిచ్చి తప్పుడు జీఓలు, కోర్టు కేసులు సాకుతో ప్రజలను మభ్యపెడుతున్న నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కబ్జాల నుంచి ప్రభుత్వ స్థలాలు, చెరువులను పరిరక్షిస్తామన్నారు. కార్పొరేటర్ల సహకారంతో నియోజకవర్గంలోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మేనిఫెస్టోలు మాయ హామీల కరపత్రాలని మండిపడ్డారు. శివారు ప్రాంతాల ప్రత్యేక ప్రణాళికలతో అభివృద్ధి చేస్తామన్నారు. కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, బద్దం ప్రేమ్‌మహేశ్వర్ రెడ్డి, రంగ నర్సింహ గుప్తా, కళ్లెం నవజీవన్‌రెడ్డి, పవన్‌కుమార్, రాగుల వెంకటేశ్వర్‌రెడ్డిపాల్గొన్నారు.

◆ చంపాపేట కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి బుధవారం షికారా ఎన్‌క్లేవ్, పటేల్‌నగర్, రాఘవేంద్రనగర్, సాయిరామ్‌కాలనీ, మారుతీనగర్‌తదితర ప్రాంతాల్లో గడపగడపకూ ప్రచారం చేశారు.

రాబోయేది బీజేపీ ప్రభుత్వమే..

నాగోలు: తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని, ఈ వారం రోజులు బీజేపీ గెలుపు కోసం కార్యకర్తలందరూ కష్టపడి పని చేయాలని కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యే, ఎల్‌బీనగర్ ఇన్‌చార్జ్ మునితర్నం నాయడు అన్నారు. బుధవారం రాత్రి కొత్తపేట డివిజన్ న్యూ మారుతినగర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు, బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



బీజేపీ ఎల్‌బీనగర్ పబ్లిక్ మేనిఫెస్టోను విడుదల చేస్తున్న బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు

అందెల గెలుపును ఎవ్వరూ ఆపలేరు



ఆర్‌కేపురంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడున్న మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి

మహేశ్వరం: మహేశ్వరంలో బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ గెలుపును ఎవ్వరూ ఆపలేరని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహా రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని పెద్దమ్మ తండా, నల్ల చెర్వు తండాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సుమారు 100 మంది గ్రామ సర్పంచ్ నీలా మోహన్‌నాయక్ ఆధ్వర్యంలో నర్సింహారెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. నర్సింహా రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ సిద్ధాంతాలకు ఆకర్షితులై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా బీజేపీలో చేరుతున్నారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. మహేశ్వరం మండలంలోని మన్సాన్‌పల్లి, సర్దార్‌నగర్, మంఖాల్ గ్రామాల్లో నిర్మాణం చేసిన డబుల్ బెడ్ రూంలు స్థానికులకు ఇవ్వకుండా పాత బస్తీకి చెందిన ఎంఐఎం కార్యకర్తలకు మంత్రి సబితారెడ్డి ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహేశ్వరంలో ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. బీజేపీలో చేరిన వారిలో బీఆర్ఎస్ నాయకులు నేనావత్ రవినాయక్, గన్యానాయక్, దేవులానాయక్, దేవ్‌సింగ్‌నాయక్, బాబు నాయక్, రాజీ, దేవులనాయక్ పలువురు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములుయాదవ్, పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి: మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: దేశంలో ప్రధాని మోదీ చేసిన అభివృద్ధిని చూసి బీజేపీకి ఓటు వేయాలని చేవెళ్ల మాజీ ఎంపీ, బీజేపీ నాయకుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజక వర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌కు మద్దతుగా బుధవారం రాత్రి ఆర్‌కేపురం కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డితో కలిసి ఆర్‌కేపురం వాసవి కాలనీలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. ఎన్ని గ్యారంటీలు ఇచ్చినా తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొంది సొంత ప్రయోజనాల కోసం పార్టీ మారిన సబితా ఇంద్రారెడ్డిని మహేశ్వరం ప్రజలు విశ్వసించరన్నారు. స్థానికుడైన బీజేపీ మహేశ్వరం అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డి, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి పిట్ట ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం కేఎల్లార్‌ను గెలిపించండి

మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి సతీమణి విజయలక్ష్మి



ఆర్‌కేపురంలో ప్రచారం చేస్తున్న కేఎల్ఆర్ సతీమణి విజయలక్ష్మి

దిల్‌సుఖ్‌నగర్: కాంగ్రెస్ సునామీలో బీఆర్ఎస్ పార్టీ గల్లంతు కావడం ఖాయమని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్లార్) సతీమణి విజయలక్ష్మి, అన్నారు. బుధవారం ఆర్కేపురంలో ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కేఎల్లార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కేఎల్లార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు తమలపాకుల హర్షలత, కాంగ్రెస్ నాయకులు సోనీ, స్వర్ణ, శిరీష చౌదరి, బాలమణి, నిర్మల రెడ్డి, విజయ, ప్రియాంక పాల్గొన్నారు.

దొరల పాలనను ఎల్బీనగర్ నుంచే రాజకీయ సమాధి చేయాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

నాగోలు: తెలంగాణ ఉద్యమాలకు, అనేక పోరాటాలకు నిలయమైన ఎల్‌బీనగర్ గడ్డ నుంచి తెలంగాణలో కొనసాగుతున్న దొరల పాలనను రాజకీయంగా సమాధి చేయటానికి ఎల్‌బీనగర్ నుంచి నాంది పలకాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం కొత్తపేట డివిజన్‌లో టీపీసీసీ ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ వజీర్ ప్రకాష్‌గౌడ్ నివాసంలో వివిధ బీసీ సంఘాలు, బీసీ విద్యార్థి, యువజన సంఘాలతో సమావేశమయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీల నుంచి పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను గెలిపించాలనే లక్ష్యంతో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యాప్తంగా బీసీల ఓట్లు బీసీలకే అనే నినాదంతో ప్రచారం చేస్తోందన్నారు. ఎల్‌బీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్‌కు ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని బీసీ సమాజం తరఫున, రాష్ట్రంలో ఉన్న 136 బీసీ కులాల తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ఎల్‌బీనగర్‌లోని యావత్తు ప్రజలంతా మధుయాష్కీకి అండగా ఉండి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వివిధ బీసీ కులాల జేఏసీ చైర్మన్ గణేష్‌చారి, దుర్గయ్య, విక్రమ్‌గౌడ్, విజయ్‌కుమార్‌గౌడ్, మహేష్ యాదవ్, బడేసాబ్, వెంకన్నగౌడ్, నర్సింహ నాయక్, నగేష్, భాస్కర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

Format C-1

(for Candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate :**T.AJEET REDDY,H.No:16-11-20/12/3, SALEEM NAGAR COLONY, MALAKPET, SAIDABAD, HYDERABAD-500036.**

Name of political party:**BHARAT RASHTRA SAMITHI**

Name of Election:**GENERAL ELECTION TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023**

*Name of Constituency:**58-MALAKPET**

I T.AJEET REDDY (name of candidate), a candidate for the abvoe mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	Cr.No: 418/2023 Hon'ble VIII Addl.Chief Metropolitan Magistrate at Nampally	FIR No: 418/2023 P.S.Chaderghat	-PENDING-	U/s.171(H) of IPC The complainant given by MK Rajasekhar, Asst.Training Officer Department of Employment and training Hyderabad and attached to flying squad team of 58 Malakpet Constituency, Hyderabad in view of forth coming elections for TS, Telangana Legislative Assembly, stated that on 06.11.2023 he along with his team attending the duty from 14.00 hrs to 22.00 hrs and he was allotted Malakpet Division. at about 19.45hrs while he along with FST Team, including Videographer moving in the locality of malakpet area got a call from Tirupathi Sub-inspector of police chaderghat and informed that Teegala Ajeeth Reddy, Constesting candidate of Bharat Rashtra Samithi Party distributing the pamphlets without mentioning the number of copies on it. Immediately he along with his team reached that spot and noticed the gathering more than 40 members were attending the Padayatra of Sri.Teegala Ajeeth Reddy, Contesting candidate of BRS Party of Malakpet Constituency. The said person obtained permission for it from 07.00 to 22.00hrs from the concerned Returning Officer. It is to submit that on there observation the above said person is distributing the pamphlets without mentioning the number of copies on it which is comes under violation of Model Code of Conduct Rules. They videographed the same with the assistance of Private Videographer Sameer Mirza. Hence he came to Chaderghat Police Station for lodge the complaint with a request to take necessary action against Teegala Ajeeth Reddy contesting candidate of BRS Party, Malakpet Constiutency as per law for violating the Model Code Conduct Rules

(B)Details about cases of conviction for criminal offences

S.No	Name of court & date(s) of Orders(s)	Description of Offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
-NA-	-NA-	-NA-	-NA-

Sd/- **T.AJEET REDDY**

58-MALAKPET ASSEMBLY CONSTITUENCY CANDIDATE

మరోసారి అవకాశమివ్వండి | మరింత అభివృద్ధి చేస్తా

ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



బీఎన్‌రెడ్డి కాలనీలో ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చంపాపేట: మరోసారి తనను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపిస్తే ఎల్‌బీనగర్‌ను మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఎల్‌బీనగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం బీఎన్‌రెడ్డి నగర్ కాలనీలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవిందరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డికి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు గజమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి తమ మద్దతు సుధీర్‌రెడ్డికే అని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ జిందాబాద్, కారు గుర్తుకే మా ఓటు అని నినాదాలు చేయడంతో ఆ ప్రాంతం మార్మోగింది.

◆ సమావేశంలో సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. గడచిన ఐదేళ్లుగా మీలో ఒకడిగా ఉంటూ కాలనీ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశానని, తనను మరోమారు గెలిపించి సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని కోరారు. ఒకప్పుడు ఎల్‌బీ నగర్‌లో నిత్యం ట్రాఫిక్ సమస్య జఠిలంగా ఉండేదని ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు, స్కై ఫ్లైఓవర్లు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.



మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న సుధీర్‌రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య

◆ ప్రభుత్వ స్థలాలలో స్థిర నివాసం ఉంటున్న పేదలకు జీఓ 58, 59 ద్వారా ఇంటి పట్టాలు అందించామన్నారు. కేసీఆర్, కేటీఆర్ అండదండలతో జీఓ 118 తీసుకొచ్చి ఎల్‌బీనగర్‌లోని 38 కాలనీలలోని ఇళ్ల, ఖాళీ ప్లాట్ల రిజిస్ట్రేషన్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామన్నారు.

◆ స్థానిక సమస్యలపై అవగాహన, నియోజకవర్గ సరిహద్దులు కూడా తెలియని ఇతర పార్టీ అభ్యర్థులు ప్రచార హంగూ, ఆర్భాటాలు, అమలుకు వీలు కాని హామీలతో మీ ముందుకు వస్తున్నారని, ఆదమరచి ఓటు వేస్తే ఐదేళ్ల పాటు ఇక్కట్లు తప్పవని హెచ్చరించారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ ప్రభుత్వానికి అధికార పగ్గాలు ఇవ్వాలని కోరారు. కాలనీ ప్రతినిధులు అనిల్ చౌదరి, సామ బుచ్చిరెడ్డి, సుమన్‌గౌడ్, శివశంకర్, రాంబాబు, ఖాజా, శ్రీనివాస్, జగన్మోహన్ రావు పాల్గొన్నారు.

వనస్థలిపురంలో..

వనస్థలిపురం డివిజన్‌లోని పల్లవి గార్డెన్‌లో మున్నూరు కాపు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మాజీ మంత్రి, పార్టీ రాష్ట్ర నాయకుడు పొన్నాల లక్ష్మయ్యతో కలిసి హాజరయ్యారు. సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని ఎల్బీనగర్‌లో కోట్లాది రూపాయల నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించి ఆదర్శనీయంగా తీర్చిదిద్దానని, మిగిలిన కొద్దిపాటి పనులు కూడా ఎన్నికల అనంతరం పూర్తి చేస్తానన్నారు.

చంపాపేటలో...

చంపాపేట డివిజన్‌లోని ప్రేమ్‌నగర్, కటకోనికుంట, నెహ్రూనగర్, రెడ్డి బస్తీ, ముస్లింబస్తీ, చిలుక బస్తీ, హరిజనవాడ, అంబేడ్కర్‌వాడ కాలనీల్లో ఎల్‌బీనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, పార్టీ సీనియర్ నేత, కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ ఆలయ చైర్మన్ నల్లా రఘుమారెడ్డితో కలిసి గడప గడపకు వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.